ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ 37

★★★★ Telephones : 74212. 74343

ప్రతి విత్తనములు

విశ్వగన్నేరు విత్తనములు మరియు వరలక్ష్మి హైబ్రిడ్-4, ఎమ్. పి.యు.-6 విత్తనములు సరసమైన ధరలకు లభించును.

వివరములకు : వరలక్ష్మి బ్రోడర్సు,
23-11-120, ఏబీరు బజారు,
గుంటూరు — 522 003
ఫోను : 23417

ఆంధ్రజ్యోతి

123629

సంపుటి 17 సంచిక 332 | విజయవాడ, జూన్ 7, 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

విస్సన్న చెప్పిందే వేదం కాదు

'పూర్ణ'

20 కోట్ల ఖర్చుతో మెట్టపల్లిలో పంచదార కర్మాగార సముదాయం ఏర్పాటు

బ్రూక్‌బాండ్ సంస్థతో మంత్రి శ్రీ నరసప్ప చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— కరీంనగర్ జిల్లాలోని మెట్టపల్లిలో 20 కోట్ల ఖర్చుతో పంచదార కర్మాగార సముదాయాన్ని ఏర్పాటుచేసే విషయమై బ్రూక్‌బాండ్ సంస్థతో రాష్ట్ర పంచదారశాఖ మంత్రి శ్రీ కె. వి. నరసప్ప చర్చలు ప్రారంభించారు. ఈ కర్మాగార సముదాయంలో పంచదార కర్మాగారంతోపాటు, ఒక కాగితం కర్మాగారం, ఒక డిస్టిలరీ కూడా వుంటాయి.

మంత్రి శ్రీ నరసప్ప నేడు విలేకరులతో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు. మెట్టపల్లిలో పంచదార కర్మాగార సముదాయాన్ని ఏర్పాటుచేయడంలో బ్రూక్‌బాండ్ సంస్థ ఆసక్తిని ప్రదర్శించిందని అందుచేత తాము ఆ సంస్థతో చర్చలు ప్రారంభించారని మంత్రి పేర్కొన్నారు.

మొదట్లో 6 వేల టన్నుల శక్తితో ఈ పంచదార కర్మాగారాన్ని ఏర్పాటుచేయడం, దీనిని 10 వేల టన్నుల శక్తికి పెంచడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇక్కడ ఒక కాగితం కర్మాగారం, ఒక డిస్టిలరీ ఏర్పాటుచేస్తారు. ప్రధానమైన పంచదార కర్మాగారం ఉప ఉత్పత్తులను కాగితం కర్మాగారం, డిస్టిలరీలు వుపయోగిస్తాయి.

పోచంపాడు ఆయకట్టు ప్రాంతం చక్కెర చెరకుసంటకు బాగా అనువైందని మంత్రి శ్రీ నరసప్ప పేర్కొన్నారు.

ఇటీవల తాను ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ వి. శివరామ్‌ను కలుసుకుని ఆంధ్రప్రదేశ్‌లో అయిదు చక్కెర కర్మాగారాలను ఏర్పాటుచేయడానికి మరొక రెండు సంవత్సరాల వ్యవధి కోరినట్టు తెలియజేశారు. ఈ క్రింది 5 పంచదార కర్మాగారాల లైసెన్సుల గడువు పొడిగించాలని మంత్రి కోరారు. ఇబ్రహీంపట్నం (విజయవాడ సమీపం), అలంపూర్, బురిగిపాడు, డిమ్మిలి, కడెం.

పై అయిదు కర్మాగారాల ఏర్పాటుకు కేంద్రం అనుమతి పత్రాలు యిచ్చి చాలకాలమైంది. అయితే ఇంతవరకు కర్మాగారం ఏర్పాటు చేయడానికి వీలుపడ లేదు. ఇవన్నీ సహకార రంగంలో ఏర్పాటవుతాయి. ఇదివరకు ఒకసారి వీటి గడువు పొడిగించారు.

ఈ కర్మాగారాలను ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలను తీసుకొనడం జరుగుతుందని శ్రీ నరసప్ప కేంద్రానికి హామీ ఇచ్చారు. వీలైతే ఈ కర్మాగారాలను సహకార రంగం నుంచి ఉమ్మడి రంగానికి మార్చడానికి ప్రయత్నం జరుగుతుంది.

ఎగుమతులకు విశేషమైన అవకాశాలు గల అతి నాణ్యమైన ఎంబడారమును ఉత్పత్తి చేయడానికి వుయ్యూరులోని కె. వి. పి. చక్కెర కర్మాగారానికి, నిజాం పంచదార కర్మాగారానికి అదనపు యంత్రాలను సమకూర్చే ప్రతిపాదన కలదని మంత్రి తెలిపారు.

తెనాలి చక్కెర కర్మాగారానికి స్థలసేకరణ జరుగుతున్నట్టు శ్రీ నరసప్ప తెలియజేశారు.

న్యూఢిల్లీలో ఆదాయంపన్ను శాఖ కమిషనర్ల మూడు రోజుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎమ్. పటేల్ (మధ్యవున్న వ్యక్తి)

జోలెకట్టుకొని పార్టీ నిధి వసూలు

మద్రాసు, జూన్ 6— అది కేంద్ర మంత్రి విన్న పద్ధతిలో జరిపిన ఎన్నికల ప్రచార సభ.

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియా గత రాత్రి ఇక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ వుండగా జనతా పార్టీ ఎన్నికల నిధికి విరాళాలు ఇవ్వడానికి పెక్కుమంది వేదిక దుట్టూ మూగారు.

వేదికపై అంతకుముందు ఇచ్చిన కాదీ తుండును పరచి, పార్టీ నిధికి తమ శక్తికొలదీ విరాళాలు యివ్వవలసిందిగ శ్రీ ధారియా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఇదా వారిక్రామిక పేత్తడనుంచి మా పార్టీ విరాళాలు వసూలు చేస్తే, ప్రభుత్వంవారి జేబులో వుండని వాడు భావిస్తాడు" అని శ్రీ ధారియా హర్షధ్వానాల మధ్య అన్నారు.

అత్యంత వంతోవంతో ప్రజల నుంచి విరాళాలు తీసుకొని శ్రీ ధారియా వారితో కరదాలనంచేసి, "ఇంకా ముందుకు రావలసింద"ని కోరారు.

మద్రాసు నగరంలో ఆరుసీట్లలో ఏడుగురు మహిళల పోటీ

మద్రాసు జూన్ 6— వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో నగరంలో 14 నియోజకవర్గాలలో ఆరు స్థానాలలో పోటీ చేస్తున్న ఏడుగురు మహిళలలో మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి రమణీ దాయ్ (వన్). ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి టి.ఎస్. ఆనంద నాయగీ కూడా వున్నారు.

ఆ ఏడుగురు మహిళలలో సమాజంలోని వివిధ స్థాయిలకు, వంపు సేవకులాలు దగర నుంచి న్యాయవాది వరకు వున్నారు.

ఎగ్మూర్ నియోజక వర్గంలో మాత్రమే ఇద్దరు మహిళలు, ఒకరు జనతాపార్టీకి సురోరలుకాంగ్రెసుకు చెందినవారు, పోటీ చేస్తున్నారు.

పోటీ చేస్తున్న ఏడుగురు మహిళలలో నలుగురు జనతాపార్టీతరఫున కాంగ్రెసు తరఫున ఇద్దరు, ఎ. ద. ఎ.డి.ఎం.కె. తరఫున ఒకరు పోటీ చేస్తున్నారు.

డాక్టర్ రాధాకృష్ణనగర్ నుంచి పోటీచేస్తున్న శ్రీమతి ఆనంద నాయగి తమిళంలో వక్త, న్యాయవాది. 1962 ఎన్నికలలో పార్కుటౌన్ నియోజకవర్గం నుంచి, 1971లో మైలాపూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1971లో పాతకాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికైన తరువాత, శ్రీమతి ఆనందనాయగి కాంగ్రెసు పార్టీలో చేరారు.

శ్రీమతి రమణీదాయ్ అత్యయిక పరిస్థితి కాలంలో అంతరంగిక భద్రతా నిర్వహణ చట్టంకింద జైలుకెళ్లి అయిన మహిళలలో ఒకరు. జనతా విభాగం అగ్రనాయకురు, రాయపురం నియోజకవర్గం నుంచి ఆమె పోటీ చేస్తున్నారు.

మంచినీరు లభ్యం కాని ఆస్పత్రి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— స్థానిక ఆస్పత్రిలో మంచినీరు లభ్యంకాని దైనం జీవనం తెలుస్తున్నది.

బేగంపేటలోని ప్రత్యేక చికిత్సాలయంలో 250 మంది చికిత్స పొందుతున్నారు. వందలు వాడని ఈ చికిత్సలో రోజుకు ప్రతివారు రదివం ఎనిమిది గ్లాసుల మంచినీరు త్రాగాలి. కాని మంచినీరుకు ఇక్కడ కటకట పడుతున్నారు.

పురపాలకశాఖ మంత్రి శ్రీతల్లా సుబ్బారాయుడు, ఏపీ ఇంజనీరింగ్ చెప్పినా లైన్‌మెన్లు నీరు వదలడం లేదట.

ఆస్పత్రిలో నీటిదుర్ డాక్టర్ శ్రీ వెంకటరావు ఈ విషయం చెప్పారు.

లోకంతీరు

"మీలాంటి వాళ్ళకు జీతంతో పని ఏమిటండీ. మీ పైసంపాదన చెప్పితే పంచదారకు "ఏ" కార్డు ఇచ్చేవాళ్ళు!"

రాష్ట్రాలలో ఏర్పడే జనతా ప్రభుత్వాలచే ఏడాదిలోగా ప్రజోపయోగకరమార్పులు

అలా జరగకపోతే రాజీనామా చేయగలవని శ్రీ వాజ్‌పాయి ప్రకటన

కాన్పూరు, జూన్ 6— శాసనసభ ఎన్నికలలో జనతాపార్టీ అధికారంలోకి వస్తే ఒక సంవత్సరంలోగా ప్రజోపయోగకర మార్పులను తీసుకురాగలదని విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయి హామీ యిచ్చారు.

కాన్పూరులోని హూల్‌బాగ్‌లో పెద్ద బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ ఒక సంవత్సరం లోగా ప్రజోపయోగకర మార్పులు లేనుకు రాలేకపోతే జనతా ప్రభుత్వాలు అధికారం నుంచి వైదొలగగలవని ప్రకటించారు.

ఇది వరకు రాష్ట్రాలలో అధికారంలో గల కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని జనతా ప్రభుత్వానికి అవరోధాలు కల్పించినట్టు ఆయన చెబుతూ కేంద్రం రాష్ట్రాల సంబంధాలు సాఫీగావుండటానికి, సాంఘిక ఆర్థికపరమైన మార్పుతీసుకు రావడానికి రాష్ట్రాలలో కూడా జనతా ప్రభుత్వాలు అధికారంలో వుండడం అవసరమని శ్రీ వాజ్‌పాయి పేర్కొన్నారు.

అధ్యక్షుల నిర్ణయంలో కొన్ని లోపాలు వుంటే వుండవచ్చునని ఆయన చెబుతూ, జనతా తిరుగుబాటుదారులు పోటీ నుంచి విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏజయవాడలో తెరిపి లేని వర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 6— విజయవాడలో నేటి ఉదయంనుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నది. నేటి మధ్యాహ్నానికి సుమారు నాలుగు దుక్కుల వర్షం పడినట్టు అంచనా.

కడచిన కొన్ని రోజులుగా ఎండలతో, వడగాలితో వణుకుతూ ఉన్న ప్రజలు పాపం చూపింది. ఎండ వేడిమి 117 డిగ్రీల వరకు పెరిగింది. సాయంత్రం కూడా వెచ్చటి గాలి వీస్తూవుండేది.

అయితే నేడు తెల్లవారేటప్పటికే ఆకాశం మేఘావృతమైంది. చల్లని గాలితో సుమారు ఎడున్నర గంటల నుంచి వర్షం ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా జల్లులు పడుతూనే వున్నాయి.

మృగశిరకార్తె నేటిరాత్రి ప్రవేశిస్తున్నది. రోహిణికార్తె చివరి రోజున కురిసిన ఈ వర్షం తొలకరి మాదన కావచ్చునని పలువురు అభిప్రాయపడ్డారు.

మృతదేహం గాలింపుకు 65 వేల ఖర్చు

కాలికట్, జూన్ 6— ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి శ్రీ రాజన్ మృతదేహం కోసం తక్కాయం రిజర్వాయరులో నీటి నిపుణుల ఆధ్వర్యంలో నౌకాదళం వారు రెండు రోజులపాటుగాలింపు జరిపినందుకు పోలీసు శాఖ 65 వేల రూపాయలు చెల్లించవలసి వుంది

"వాడుక, గ్రాంథిక భాషల అంతరాన్ని తగ్గించాలి"

తెలుగు అకాడమి సదస్సులో మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— వాడుకభాష, గ్రాంథిక భాషల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు భాషా పండితులు కృషిచేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ నందిరి వెంకట కృష్ణారావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు. సంస్కృతీపరంగా కావడానికి ఈ అంతరాన్ని తగ్గించవలసిన అవసరం ఎంతైనా వున్నదని కూడా ఆయన అన్నాడు.

సాంఘిక భాషా శాస్త్రాలు అన్న అంశంపై తెలుగు అకాడమీ ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సు నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైంది. ఆ సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ కృష్ణారావు సదస్సువారు హితకరమైన భాషా పండితులకు ఈ విజ్ఞప్తి చేశారు.

వాడుక, గ్రాంథిక భాషల మధ్య అంతరాన్ని తగ్గించకపోతే మాతృభాష తోడన జరగాలన్న మూడనకున్న ప్రయోజనాలు పూర్తి అవగాహన కావని ఆయనఅన్నారు.

సమావేశాలలో మాట్లాడే భాషకంటే వాడుక భాష స్థాయి తక్కువైనదని, సమావేశాలలో మాట్లాడడానికి తగిందే కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ అపోహను తొలగించడానికి వాడుక భాషలో తగిన ఆధునిక మార్పులు చేయవలసి వున్నదని ఆయన అన్నారు. ఈ విధంగా చేస్తే నిత్యజీవితంలో వాడుక భాష ప్రతిష్టను ఇనుమడిస్తుందనే అభిప్రాయాన్ని శ్రీ కృష్ణారావు వెలిబుచ్చారు.

వాడుక భాషవలె గ్రాంథిక భాషకూడా సులభతరమని పిల్లలు తెలుసుకొంటే తప్పు మాతృ భాష బోధనకు పరిపూర్ణత రాదని ఆయన అన్నారు. ఒకే ప్రాంతంలో ఒకే వాడుక భాష పరిపాటి దినాలుగా వుంటున్నదని, ఈ అసమానతలను తొలగించాలని ఆయన కోరారు. సాంఘిక, ప్రాంతీయ సమైక్యతను పెంపొందించేందుకు భారతీయ భాషలను సులభతరం చేయడానికి అవసరమైన పద్ధతులను వీలుపరచవలసి వున్నదని ఆయన అన్నారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, అకాడమి ఉపాధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ, ఇటీవల వెలువడిన ఇంటర్మీడియెట్ పరీక్షలను వరికి పై తెలుగు బోధన భాషగా గల విద్యార్థుల సంఖ్య, ఇంగ్లీషు బోధన భాష గల విద్యార్థుల సంఖ్యకు సమంగా ఉన్నదని అన్నారు.

తెలుగుసంటె ఇంగ్లీషు భాషాబోధన పటిష్టంగా వుండుటయే అభిప్రాయపడ్డ ఇందుకు కారణమా అనిఆయన ప్రశ్నిస్తూ, ఈ సదస్సులో ఈ సమస్యను గురించి చర్చించాలని సూచించారు.

ఎన్నిక బెంగాల్ శాసన సంచాలకుడు సత్యుడు, సాహిత్య అకాడమీ అధ్యక్షుడు, ప్రముఖ భాషా శాస్త్రవేత్త డా॥ సుకుమార్ సేన్, ప్రొఫెసర్ సుశీలకుమార్ చక్రవర్తి వంటి పట్ల సంతాపసూచకంగా సదస్సు ఒక నిమిషం మౌనం పాటించింది.

కోశాధ్యక్షుడు రెడ్డి శ్రీ ఎస్. వెంకటస్వామి స్వాగతం చెప్పారు.

ఎడతెగని వర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 6— విజయవాడలో నేటి ఉదయంనుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నది. నేటి మధ్యాహ్నానికి సుమారు నాలుగు దుక్కుల వర్షం పడినట్టు అంచనా.

కడచిన కొన్ని రోజులుగా ఎండలతో, వడగాలితో వణుకుతూ ఉన్న ప్రజలు పాపం చూపింది. ఎండ వేడిమి 117 డిగ్రీల వరకు పెరిగింది. సాయంత్రం కూడా వెచ్చటి గాలి వీస్తూవుండేది.

అయితే నేడు తెల్లవారేటప్పటికే ఆకాశం మేఘావృతమైంది. చల్లని గాలితో సుమారు ఎడున్నర గంటల నుంచి వర్షం ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా జల్లులు పడుతూనే వున్నాయి.

మృగశిరకార్తె నేటిరాత్రి ప్రవేశిస్తున్నది. రోహిణికార్తె చివరి రోజున కురిసిన ఈ వర్షం తొలకరి మాదన కావచ్చునని పలువురు అభిప్రాయపడ్డారు.

పెషెల్స్‌లో కర్ఫ్యూ

నైరోబీ, జూన్ 6— పెషెల్స్‌లో తిరుగుబాటు విజయవంతంగా జరిగిన అర్థరాత్రి ఇప్పుడు కర్ఫ్యూ అమలులో వున్న పరిస్థితి నెలకొంది. అధ్యక్షుడు జేమ్స్ మంచెమ్ దేశంలో లేని సమయంలో పెషెల్స్‌లో తిరుగుబాటు జరిగింది.

కొత్త అధ్యక్షుడుగా ఎదిగిన పీఠికరించిన మాజీ ప్రధాని అల్బర్ట్ రెనే నేడు వారాలాన్నింటిని మూసివేయాలని ఆదేశించారు. అత్యవసర సర్వీసులలోని వారు తప్ప మిగిలిన కార్మికులంతా ఇళ్ళలోనే వుండాలని ఆదేశించారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎ.కె.ఆంటోనీపై గాలివంటి పరిశీలన సంపదకు కాలక్షేపం నుంచి విముక్తి కల్పించడం అత్యవసరమని మాదించినట్టు తిరువేంద్రం వార్త.

గోవా కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ ఉదంతం

పనాజీ, జూన్ 6— కొద్ది గంటల పాటు ప్రత్యర్థుల రహస్య నిర్బంధంలో గడిపిన తరువాత, "కలవిపరుండా" పోయిన కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ లియోనెల్లో లిరిగి కాంగ్రెసు శిబిరంలోకి వచ్చాడు.

కొంత నియోజక వర్గమైన సవిలేమ నియోజకవర్గం నుంచి మూడవ పర్యాయం ఎన్నికైన శ్రీ ఫెర్నాండ్ తన్న తరువాత అనుకూలించనుకుపోయినట్టు ఆయన భార్య లభ్యమైంది గవర్నర్‌కు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేశారు.

కొత్త మంత్రివర్గం ఏర్పాటుచేయడానికి అసెంబ్లీలో తమ పార్టీ ఇలాన్ని పెంచుకోడానికై కాంగ్రెసు పార్టీ ఎం.ఎల్.ఎలను పార్టీ మార్పిడి చేయడానికి మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ చేసిన దుష్ట యత్నం అని కాంగ్రెసు బయటపడ్డ నేడు వర్ణించారు.

గతరాత్రి ప్రొద్దుపోయిన తరువాత శ్రీ ఫెర్నో, ఎం.ఎల్.ఎ. ప్రధాన కార్యదర్శి శ్రీ పుష్పసేలిస్కార్‌తో కలసి స్థానిక వార్తా పత్రిక కార్యాలయానికి వచ్చి, తాను కాంగ్రెస్ పార్టీ నుంచి రాజీనామాచేసి ఎండిపిలో చేరుతున్నట్టు చెప్పారు. కాని, విశేషమేమంటంటే, ఒక గంట తరువాత అదే వార్తా పత్రిక కార్యాలయానికి ఆయన భార్య, కాంగ్రెస్ సహచరులతో కలసి తిరిగివచ్చి, తాను కోరక చేసిన ప్రకటనను వత్తిడివల్ల చేశానని, తాను కాంగ్రెసు వాదినని, కాంగ్రెసు వాదిగానే వుంటానని చెప్పారు.

అయితే, ఎన్నికల తరువాత తాను ఎం. జి. పీలో చేరతానన్న కొర్కెను శ్రీ ఫెర్నో వ్యక్తంచేశారని ఎం. జి. పి. పక్షనాయకుడు పర్గాలు తెలియజేశాయి.

ఇటీవలవుండగా కొత్త మంత్రివర్గం ఎప్పుడు ఏర్పడుతుందో లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయంవారు చెప్పలేకపోతున్నారు. కొన్ని సమస్యలు పరిష్కారం కావలసివున్నందున, మంత్రివర్గం ఏర్పాటుకు కొంతకాలం పడుతుందని ఎం. జి. పి. వర్గాలు తెలియజేశాయి. రామన్ నుంచి ఎన్నికైన శాసన సభ్యుడు శ్రీ ఎం. ఎం. కాపెల మే డిక్కడకు వచ్చాడు. శ్రీ కాపెల తమ పార్టీని సమర్థిస్తారని శ్రీమతి గాంధీకి చెప్పారు.

సోషలిజం నుంచి దేశాన్ని మళ్ళించే ప్రమాదం

—శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

భోపాల్, జూన్ 6— దేశం సోషలిజం నుంచి దూరం అవుతున్నదని, మాజీ పాలకులు, పెట్టుబడిదారులు పాలకవర్గమైన జనతాపార్టీ సంఘటితమౌతున్నారని, దీని వల్ల దేశానికి కొత్తముప్పు ఏర్పడిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

న్యూఢిల్లీ, నిప్పాపీలలో జరిగిన పెద్ద బహిరంగ సభలలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జనతాపార్టీకి ఎట్టి కార్యక్రమం లేదన్నారు.

అయితే ప్రజా సంక్షేమం కోసం జనతా పార్టీ ఎప్పుడు ఎట్టి ఆర్థిక కార్యక్రమాన్ని ప్రారంభించినా దానికి కాంగ్రెసు పూర్తి సహకార మివ్వగలదని ఆయన అన్నారు. కాని, జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కలదని ఈ రెండు మాసాలలోను హరిజనులు, అదివాసుల ఇక్కట్లు పెరిగాయని, శాంతి భద్రత పరిస్థితి క్షీణించిందని, దౌర్జన్యకాండ పెచ్చరిల్లిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ధరలు విపరీతంగా పెరిగాయని, కొన్ని నిత్యజీవితావసర వస్తువులు నిపణిమంచి మాయమైనవని, ప్రభుత్వం ఈ విషయంలో ఉపేక్షవహించిందని ఆయన తెలిపారు.

కాంగ్రెసు తన పొరపాట్లను ఒప్పుకొని, క్షమాపణ చెప్పినందున దానిపట్ల కలిగిన కోపాన్ని ప్రజలు విడనాడాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో కూడా జనతా పార్టీ అధికారంలోకి వస్తే, దేశం ఏకపక్ష పాలన ప్రమాదాన్ని ఎదుర్కొనగలదని, అధికార వ్యామోహానికి హద్దూఅదుపు వుండబోదని ఆయన హెచ్చరించారు.

శ్రీ రెడ్డి అంతకు ముందు కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో సమైక్యంగా కృషిచేసి, పార్టీ అభ్యర్థుల విజయాన్ని సాధించాలని కోరారు.

కాశ్మీర్ ఎన్నికలలో పోటీల తీరు

శ్రీనగర్, జూన్ 6— జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో మొత్తంమీద పోటీలు త్రిముఖంగానే వున్నప్పటికీ, కాశ్మీర్ లోయలో పెక్కు ఎద్దుణప్రాంతాలలో షేక్ అబ్దుల్లా నాయకత్వానగల నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థులు సుముఖి పోటీలో ఎదుర్కొనవలసి వుంది.

కాంగ్రెసు పెక్కు వర్గాల నియోజకవర్గాలలో పోటీ నుంచి తప్పుకొని, గ్రామప్రాంతాలలో తన శక్తి యుక్తులను కేంద్రీకరించే వ్యూహాన్ని అనుసరించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది.

శ్రీ దేశాయ్ విదేశపర్యటనలో పలువురు నాయకులతో చర్చలకు అవకాశం

లండన్, జూన్ 6— కామన్వెల్త్ సమావేశాలలో పాల్గొనడానికి ఇండియా ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ నెల ఎడవ తేదీన లండన్‌కు వచ్చినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభిస్తుంది. శ్రీ దేశాయ్ లండన్‌లో వున్న సమయంలో ఆయన అనేక కార్యక్రమాలలో పాల్గొంటారు. కామన్వెల్త్ సమావేశం ఈ నెల 8వ తేదీన ప్రారంభమౌతుంది.

బ్రిటన్‌లో అధికసంఖ్యలో వున్న భారతీయులు శ్రీ దేశాయ్ రాకకోసం ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. ఆయనకు ఘన స్వాగతం ఇవ్వడానికి వారు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 12వ తేదీన రాయల్ ఆల్బర్ట్ హాలులో శ్రీ దేశాయ్ ప్రసంగించడానికి ఒక బహిరంగ సభను కూడా వారు ఏర్పాటుచేస్తున్నారు.

శ్రీ దేశాయ్ రాకకోసం ఆత్రుతతో భారతీయులు మాటుకే ఎదురుచూడడం లేదు. ఇటీవల ఇండియాలో జరిగిన ఎన్నికల పరిణామాలలో ఆశ్చర్యకర పరిణామాలు కారణంగాను, శ్రీ దేశాయ్ విశిష్ట వ్యక్తిత్వం కారణంగాను, విదేశాలలో అయనకు గల దృఢ అభిప్రాయాలవలనూ అయన మీద ప్రపంచ వార్తాపత్రికలన్నీ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి.

ప్రధాని శ్రీ దేశాయ్ గౌరవార్థం ఇండియన్ జర్నలిస్టుల సంఘంవారు ఏర్పాటు చేస్తున్న విందుకు అనేక దేశాలనుంచి పత్రికా విలేకరులు హాజరౌతున్నారు. లండన్‌కు చేరుకోగానే శ్రీ దేశాయ్ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తారు.

ఆయన పర్యటనకు జరిగే ఎన్నికల ప్రచారంలో వివరిరోజులలోను, పార్లమెంటుఖర్చెట్ సమావేశాలమోటి రోజులలోను శ్రీ దేశాయ్ ఇండియాలో వుండకుండా రోమ్మిదిరోజులు ఏదేశ పర్యటన కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టినట్టని అనేక మంది పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. అయితే, కామన్వెల్త్ సమావేశాలకు హాజరయ్యే 30 దేశాల అధినేతలతో ఒకేసారి చర్చలు జరపడానికి, ఇదివరకటి పరిపాలనలో పట్టిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ దేశాయ్ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

బుధవారం నుంచి వరుసగా మూడు రోజులపాటు బ్రిటన్‌లో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నివాస భవనంలో జరిగే విందులలో శ్రీ దేశాయ్ వివిధ దేశాల నాయకులను కలుసుకొంటారు. శ్రీ బి. కె. నెహ్రూ నివాసంలోనే శ్రీ దేశాయ్ బస చేస్తారు.

జూన్ 9వ తేదీన శ్రీ దేశాయ్ లంగ్లాదేశ్ అధ్యక్షుడు మేజర్ జనరల్ జియావుర్ రెహమాన్‌తో చర్చలు జరుపుతారు. ఆ మరుసటి మేజర్ జనరల్ జియావుర్ శ్రీ దేశాయ్‌ని కలుసుకొని చర్చలు జరుపుతారు.

మామూలు ఎయిర్ ఇండియా ప్రయాణికుల విమానంలో ప్రయాణంచేసి లండన్ వస్తున్న ప్రధాని శ్రీ దేశాయ్ విమాన క్రాయయం మంచి పరాపరి బ్రిటిష్ ప్రధాని అధికార నివాసం "10-డౌనింగ్ స్ట్రీట్"కు వెళ్ళి శ్రీ జేమ్స్ కలహన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుంటారు.

బుధవారంనాడే శ్రీ దేశాయ్ ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ ఫ్రాసెమ్‌ను అదయంపూహార సమయంలో కలుసుకొంటారు. ఆ రోజునే బ్రిటిష్ రాజీ చేస్తున్న విందులో ఇండియా ప్రధాని పాల్గొంటారు. జూన్ 11వ తేదీన ఆయన స్కాట్‌లాండ్ వెళ్ళి తెనవ ప్రధాని శ్రీ టూరోతో చర్చలు జరుపుతారు. జూన్ 13వ ఆయన బ్రిటిష్ కన్సర్వేటివ్ నాయకురాలు శ్రీమతి థాచెర్‌తో చర్చలు జరుపుతారు. జూన్ 14వ నాడు నాయకుడు ఏతో ఇండియా ప్రధానిని కలుసుకొంటారు.

రాష్ట్రంలో కాంగ్రెసువాదుల మధ్య మరింత సుహృద్భావ వాతావరణం

—రాజకీయ పరిశీలకుల భావన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— రాష్ట్రంలో కాంగ్రెసువాదుల మధ్య మరింత సుహృద్భావ వాతావరణం నెలకొనడానికి నిన్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మాజీ మంత్రి శ్రీ నారపరెడ్డి చర్చలు జరిపినప్పుడు, ముఖ్యమంత్రి అయన గౌరవార్థం విందు చేస్తారు.

ఆ విందు సందర్భంలోనూ, కాంగ్రెసు అధ్యక్షుడు హైదరాబాద్‌లో వున్న తరుణంలోనూ, రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పటిష్టంచేసి కాంగ్రెసువాదులు సామరస్యంగా, సరదాగా హాయితో కలిసి కృషి చేయవలసివుంది.

ఈ దృష్టాంతాన గురించి నిన్న జరిగిన చర్చలలో ఎవరివారు అభిప్రాయాలను తెలియజేసుకొనడం జరిగిందని అంటున్నారు.

అయితే, నిర్దిష్టమైన, విస్పష్టమైన ప్రతిపాదనలేవీ నిన్నటి చర్చలలో ప్రస్తావనకు రాలేదని అంటున్నారు.

వచ్చే సదస్సు లేదీన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి అయన గౌరవార్థం విందు చేస్తారు.

ఆ విందు సందర్భంలోనూ, కాంగ్రెసు అధ్యక్షుడు హైదరాబాద్‌లో వున్న తరుణంలోనూ, రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పటిష్టంచేసి కాంగ్రెసువాదులు సామరస్యంగా వ్యవహరించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి ఇష్టాగోష్టిగా చర్చలు జరగవచ్చు.

చిరంజీవి సాంబశివరావు

కనపడుట లేదు

సాంబా!

నీవు వెళ్ళినప్పటినుంచి మీ అక్క, నేను భోజనంకూడా చేయుటలేదు. నీవు వెంటనే రాగోరుతాను. నీవు భయపడకుండు.

ఇట్లు,
మీ కా మోహనరావు,
R. T. O. Office,
Vijayawada

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

గోవా ఎన్నికలు

గోవా ఎన్నికల ఫలితాలనుబట్టి, అక్కడ అధికార పక్షం మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి ఇంకా ప్రజలలో పలుకుబడి బాగా వున్నట్టుస్పష్టమౌతున్నది. దీనిని ఒకప్రక్క మొన్ననే ఉత్తర భారతదేశంలో లోక్‌సభ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన జనతాపార్టీ, మరొకప్రక్క అఖిల భారతపక్షం కాంగ్రెసుల తీవ్ర ప్రచారాన్ని, ప్రతిఘటనను ఎదుర్కొని, ఎమ్. జి. పి. 30 స్థానాలలో 15 స్థానాలు గెలుచుకోవడం సామాన్యమైన విషయం కాదు.

1961లో నిశంకుశ పోర్చుగీసు పరిపాలన నుంచి గోవాను భారత ప్రభుత్వం విముక్తం చేసినప్పటి నుంచి అక్కడ నాలుగుసార్లు జరిగిన ఎన్నికలలోను మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ తన ఆధిక్యతను నిలబెట్టుకుంటూ వస్తున్నది. కిందటి సారి జరిగిన ఎన్నికలలో ఈ పార్టీకి 30 స్థానాలలోను 18 స్థానాలు లభించాయి. కాగా, ఈసారి 15 స్థానాలు లభించినవంటే, ఓటర్లలో దాని పరిస్థితిలో పెద్దగా తేడా వచ్చినట్టు చెప్పలేము. పైగా, ముఖ్యమంత్రి శ్రీమతి శశికళ కాకోడ్కర్‌పై ప్రత్యర్థులు తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేసిన విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే, ఇది ఎం. జి. పి. కి విజయమేనని చెప్పాలి.

కాగా, ఈ ఎన్నికలలో కాంగ్రెసుకు పది స్థానాలు రావడం విశేషమే. కిందటి సారి గోవా అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు ఒకే ఒక్క స్థానం లభించింది. లోగడ గోవాలో జరిగిన ప్రతి ఎన్నికలోను ఎమ్ జి. పి. ని నిర్జించాలని కాంగ్రెసు విశ్వ ప్రయత్నం చేసినా, అది సాధ్యం కాలేదు

ఈసారి కాంగ్రెసుకు పది స్థానాలు లభించడానికి ఒక కారణాన్ని పేర్కొనవచ్చు. కిందటిసారి ఎన్నికలలో పదిస్థానాలు సంపాదించిన యునైటెడ్ గోవన్స్ పార్టీ ఇటీ ఆ రెండుగా చీలి, ఒక భాగం కాంగ్రెసులో కలవగా, మరొకభాగం జనతా పార్టీలో చేరింది. ఈసారి కాంగ్రెసుకు పది స్థానాలు రావడానికి ఇది కొంతవరకు దోహదం చేసి వుండవచ్చు. అదే విధంగా జనతా పార్టీకి యునైటెడ్ గోవన్స్ పార్టీలోని ఒక భాగం మద్దతు లేకపోతే ఆ మూడు స్థానాలుకూడా లభించి వుండేవి కాదేమోనని కొందరు సందేహం వెలిబుచ్చుతున్నారు. అయితే, లోగడ ఎమ్ జి. పి.కి బలీయమైనదిగా పరిగణించిన కొన్ని నియోజకవర్గాలలో జనతా పార్టీకి పరిగణనీయమైన సంఖ్యలో ఓట్లు పడడం, ఎం.జి.పి.కి పెట్టని కోటలుగా భావించిన రెండు, మూడు స్థానాలను కాంగ్రెసు కైవసం చేసుకోవడం గమనార్హం.

ఎన్నికలలో గెలిచిన ఒక ఇండిపెండెంట్ ఎన్నికలు పూర్తికాగానే తాను ఎమ్. జి. పి. ని బలపరచగలనని ప్రకటించడం, తిరిగి తన సమర్థనను ఉపసంహరించుకోవడం, ఒక కాంగ్రెసు సభ్యుని అధికారపక్షం అపహరించిందని ఆయన భార్య పిర్యాదు చేయడం— ఇట్టి సంఘటనలు ఇంకా సుస్థిరం కాని, పరిణతం కాని మన ప్రజాస్వామ్య వ్యవస్థకు నిదర్శనాలు. ఇక గోవాలో రాజకీయ అస్థిరత్వం ఏర్పడబోతున్నదని చెప్పనక్కరలేదు.

ఎన్నికలలో ఏ రాజకీయపక్షానికి తిరుగులేని మెజారిటీ రానప్పుడే రాజకీయ అస్థిరత్వం ఏర్పడుతుంది; పార్టీల మార్పిడికి ప్రోత్సాహం లభిస్తుంది. ఈ పార్టీల మార్పిడిని ఎంత త్వరగా అరికడితే అంతమంచిది. ముఖ్యంగా త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పార్టీల మార్పిడిని నివారించడానికి రాష్ట్రపతి ఆర్డినెన్సును ప్రకటించినా సముచితం, సమయోచితం కాగలదు.

*** నీతి * సత్యాలు ***

[illegible] మధ్యలో గుర్రాలను మార్చడం మంచిది కాదు.

—[illegible] (లాస్ట్ తరిగి ఎన్నికను [illegible])

తమిళనాడు రాష్ట్ర, జిల్లా కాంగ్రెసు నాయకుల నియంతృత్వధోరణి

ఎ.ఐ.సి.సి. సభ్యుని విమర్శ

వెల్లూరు, జూన్ 6 — తమిళనాడులోని రాష్ట్ర, జిల్లా నాయకత్వంలో నియంతృత్వ ధోరణి, ముఠాతత్వం ప్రబలినట్టు ఉత్తరార్కాట్ జిల్లాలో ప్రముఖ కాంగ్రెస్‌వాది, ఎ.ఐ.సి.సి. సభ్యుడు శ్రీ ఆర్. జీవరత్న మొదలియార్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ కాను బ్రహ్మానందరెడ్డికి వ్రాసిన ఒక లేఖలో పిర్యాదు చేశారు.

పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహించడానికి చేసిన నిర్మాణాత్మకమైన సూచనలను టి.ఎన్.సి.సి. అధ్యక్షుడు శ్రీ మదుసూదన్ ముప్పనార్ అక్షేపం చేసినట్టు శ్రీ జీవరత్న మొదలియార్ ఆరోపించారు.

కాను కాంగ్రెస్‌లోనే నుండి ప్రజలకు సేవచేస్తానని ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడికి హామీఇస్తూ తమిళనాడు అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో కాంగ్రెస్‌కే ఓటు చేయవలసిందని తన అనుచరులకు స్వాతంత్ర్య యోధులకు విజ్ఞప్తి చేసినట్టు తెలియచేశారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెసును బలపరిచే ఉద్దేశంలో వున్నట్టు తనకు తెలియవచ్చినట్టు శ్రీ జీవరత్న మొదలియార్ తన లేఖలో తెలిపారు.

ఖరీఫ్ పంట అధికోత్పత్తికి కొన్ని ముఖ్య సూచనలు

రాబోయే ఖరీఫ్ ఋతువులో మంచి పంట లను పండించడానికి కేంద్ర వ్యవసాయశాఖ వివిధ రాష్ట్రాలకు తగిన సూచనలు విచ్చింది. ఆయా రాష్ట్రాలలో పర్యటించి, ఆయా రాష్ట్రాలలోని వ్యవసాయ పరిస్థితులను పరిశీలించి, ఆ సూచనలను అనుసరించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సూచనలివ్వడం జరిగింది.

వ్యవసాయ శాఖకు, ఇతర ఎజన్సీల మధ్య తగిన సహకారం వుండేటట్టు క్రియాత్మక సమన్వయీకృత పథకాన్ని రూపొందించవలసిందిగా ఆయా రాష్ట్రాలకు సలహా ఇవ్వడం జరిగింది. ఈ పథకంలో వివిధ రాష్ట్రాలలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వీటి పొదుపు, విద్యుచ్ఛక్తి శాఖలు కూడా పాల్గొంటాయి.

ఆయా రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితులను అనుసరించి ఈ పథకాలు రూపొందించబడినా, స్థూలంగా ఈ క్రింది విషయాలపై ఈ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

1 ఆయా రాష్ట్రాలకు అనువైన ఎక్కువ పంటనిచ్చే రకాలను ఎన్నుకొనడం. పొర్యమైనంత ఎక్కువ విస్తీర్ణంలో వీటిని పండించడం.

2. రైతులకు అందులో కావలసిన బాటిని సరఫరా చేయడం బాటిని రైతులు సరిగా ఉపయోగించేటట్టు చూడడం.

3. రైతులకు కావలసిన పరపతి సౌకర్యాలను కలుగజేయడం

4. రైతులకు తగిన సౌకర్యాలను కలుగజేయడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధించడం.

5. అధునిక వ్యవసాయ పద్ధతులపై తగిన శిక్షణ ఇవ్వడానికి పిలిచి వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ శాఖలు రైతులకు, విస్తరణ కార్యకర్తలకు తర్ఫీదు ఇవ్వడంలో తగిన చర్యలు తీసుకొనడం.

6 అదనులో తగిన పద్ధతిలో నారుమళ్ళను పోసే విధానంపైన విత్తనాలను బల్లే పద్ధతిపైన రైతులకు తగిన శిక్షణ నివ్వడం.

60 శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి ఖరీఫ్ పంట ద్వారానే

మన దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాలలో 60 శాతం ఖరీఫ్ పంట ద్వారానే ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో వరి జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు ముఖ్యమైనవి. ఇక్కడ ఇంకొక విషయం జ్ఞాపకం వుంచుకోవలసి వుంటుంది ఆహార ధాన్యాల ఉత్పత్తిలో హెచ్చు, తగ్గులు ముఖ్యంగా రబీ ఋతువులో కంటె, ఖరీఫ్ ఋతువులోనే సంభవించుతాయి అందు

పాడిపంటలు

[illegible] పరపరా విషయంలో పై పరిశ్యాలు పంటలివ్వడకుండా వుండడానికి రైతులు, ప్రభుత్వ ఎజన్సీలు ఖరీఫ్‌పంట విషయంలోనే ఎక్కువశ్రద్ధ తీసుకోవాలి.

అదనులో పరినాట్లు

అందుచేతనే, ఆయా దూరార వాతావరణ పరిస్థితులకు అనువైన పరిరకాలను ఎన్నుకొనడం అదనులో పరినాటడం ఎంతైనా ముఖ్యం

ఉమ్మడి నారుమళ్ళ పథకం

అదనులో పరినాట్లు పడేటట్టు రైతులకు తోడ్పడానికి పీటి పరపరా సౌకర్యం వున్న చోట్ల ధారీపత్తున పరినుళ్ళను పెంచి, వారను రైతులకు పరపరా చేసే పథకం కూడా చేపట్ట బడింది. అదే విధంగా ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో పశినారను పెంచి, రైతులకు పరపరాచేసే పథకంకూడా చేపట్టబడింది. దీనివల్ల పీటిపరపరాలేని చోట్ల రైతులు ముదురుదశను పూర్తిచేయడానికి తగిన సౌకర్యం లభించగలదని ఆశింపబడుతున్నది. దీని కై 1977—1978 బడ్జెటులో 90 లక్షల రూపాయలు ఆటాయించబడింది. తొలకరి వర్షాలు పడగానే రైతులకు పరపమైన ధరపు ఈ నాడు విత్రయించబడుతుంది.

పై చర్యల ద్వారా ఖరీఫ్ పంట కాలంలో మంచి పంటలు పండించే అవకాశం రైతులకు కలుగుతుందని ఆశింపబడుతుంది.

1977 జూన్ 7 మంగళవారం	1977 జూన్ 8 బుధవారం
శ్రీ పింగళనామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ షష్ఠి: మా॥ 2.17 ధనిష్ఠ వా॥ 5.34 వర్జ్యం: రా॥ 12.46 నుంచి 2.22 వరకు	శ్రీ పింగళనామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ సప్తమి: మా॥ 1.26 శతభిషం వా॥ 5.41 వర్జ్యం: రా॥ 12.41 నుంచి 1.53 వరకు

పట్టణస్థలాల పరిమితి చట్టంలో మూడు ప్రధాన లోపాలు

హైదరాబాదు సదస్సులో శ్రీ ఎక్బోటే వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 6—పట్టణస్థలాల పరిమితి చట్టంలో మూడు ప్రధాన లోపాలను మాజీ న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే నేడు ఎత్తి చూపి వాటిని సవరించాలని అన్నారు.

నగర భూముల పరిమితి చట్టంపై జరిగిన సమావేశాన్ని శ్రీ ఎక్బోటే ప్రారంభించారు.

ఈ చట్టాన్ని అమలుజరిపే అధికారులు ఋణపాట్లు తెలియని రెవిన్యూ ఉద్యోగుల చేతులలో పెట్టడం మొదటి లోపంగా శ్రీ ఎక్బోటే పేర్కొన్నారు. అప్పీలుకూడా రెవిన్యూ అధికారులకే చేయవలసిరావడం మరో విడ్డూరమన్నారు. దీనిస్థానే, జిలా జడ్జికి అధికారం వుండాలన్నారు. లేకపోతే ఉత్తర్వులన్నీ వున్నవారికి హానికరంగా మారే ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

వ్యవసాయ భూములు పరిమితిపట్టంలో లేని ప్రజాస్వామిక వ్యతిరేక నిబంధనలు ఇందులో ప్రవేశ పెట్టారని అధికారులే బ్రిట్యుర్‌పై పెత్తనం చేస్తున్నారని అన్నారు.

ఈ చట్టంలో బహిరంగవర్గాలకు మిగులు భూములు ఇచ్చే ప్రతిపాదన ఎక్కడాలేదని పరిశ్రమల విస్తరణకై అవకాశం కూడా లేదని, రాష్ట్రప్రభుత్వం మిగులు పేరిట స్వీకరించిన అధికారాలు దుర్వినియోగ మవుతున్నాయని చెప్పారు.

ఈ చట్టం వల్ల వేలాది కేసులు అపరిష్కృతంగా మిలిచిపోయాయని, పటం కట్టుదిట్టంగా అమలుజరిగాలంటే లోపాలను తొలగించాలన్నారు.

తొలుత మాజీ శాసనసభ్యుడు సభ్యుడు శ్రీ డి.వి. సుబ్బారావు పరిచయ వాక్యాలలో ఈ సభ సంప్రదాయ సంరక్షణ నిమిత్తం ఉద్దేశించిందని అభిప్రాయపడ్డారు.

శ్రీ సయ్యద్ అక్బర్ హుస్సేన్ స్వాగతం పలుకుతూ ఈ చట్టం రాజకీయోద్దేశాలతో చేశారని ఆరోపించారు.

సమావేశానికి రిటైర్డు ఐ.ఎ.ఎస్ అధికారి శ్రీ జి. నారాయణచెట్టి అధ్యక్షత వహిస్తూ కొద్దిమంది చేతులో అస్తులు కేంద్రీకరించరాదనే ఉద్దేశంతో ఈ చట్టం తెచ్చినా, వాస్తవానికి దేన్ని తిడుతున్నామో మధ్య, పేద వర్గాలన్నారు. నిమ్నపరిహారార్హత నిరంతరంగా వున్నదని అన్నారు. శ్రీలంక హక్కులను సంరక్షించే ప్రతిపాదన చట్టంలో కనిపించలేదన్నారు.

సమావేశంలో శ్రీయుతులు పి. బాబురెడ్డి శాసనసభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు, శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రాజారావు మాట్లాడారు.

సమావేశం చటానికి కొన్ని ప్రతిపాదనలు మాచించింది.

మధ్య తరగతి వారి భారీస్థలాలకు మినహాయింపు ఇవ్వాలని, నగర శివార్లలో రెండు కిలోమీటర్ల మేరకు చట్టాన్ని వర్తింపజేయాలని, వంశపారంపర్యంగా భారీస్థలాలను పొందితే ఛాటిని మార్కెట్ రేటులో నష్టపరిహారం ఇవ్వాలనికోరారు

సూడెంట్సు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన ఉద్యమంలో పాల్గొన వందుకు విద్యార్థి జనతాను కాంగ్రెసు అనుకూల కేంద్ర స్టూడెంట్సు యూనియన్ అభినందించినట్టు కొత్తకోట వార్త.

ఒరిస్సా జనతానుంచి మరి 15 మంది సభ్యుల బహిష్కరణ

తుపనేశ్వర్, జూన్ 6— పశ్చిమ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నిందు నియోజకవర్గాలలో అధికారపార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నందుకు ఒరిస్సాలోని జనతా పార్టీ నుంచి మరి 15 మందిని బహిష్కరించారు.

పార్టీ నుంచి బహిష్కరించిన వారిలో రిద్దయిన ఒరిస్సా అసెంబ్లీలోని ముగ్గురు సభ్యులు వున్నారు. కొత్తగా ఎన్నికలు జరపడానికి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన సందర్భంలో ఆ ముగ్గురు కాంగ్రెసుకు రాజీనామా చేసి జనతా పార్టీలో చేరారు. ఆ ముగ్గురి పేర్లు: శ్రీ రాధా మోహన్ మిశ్రా, శ్రీ కృష్ణచంద్ర పండా, శ్రీ ఖుదీరామ్ కూనార్.

వారిని ఒరిస్సా రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్ పార్టీ నుంచి బహిష్కరించినట్టు విన్న ప్రకటించారు.

అధికారపార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నందుకు ఇంతవరకు మొత్తం 75 మందిని జనతాపార్టీ నుంచి బహిష్కరించారు.

ఇదిలావుండగా ఒరిస్సా పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ బినాయక్ ఆచార్య, పార్టీ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నందుకు మొత్తం 17 మంది పార్టీ సభ్యులను పార్టీ నుంచి ఆరు సంవత్సరాల పాటు బహిష్కరించారు.

జనతా లెజిస్లేచర్ నాయకుల ఎన్నికలో పార్టీ విభాగాలకు స్వేచ్ఛ

—శ్రీ చంద్రశేఖర్ ప్రకటన

నాగపూర్, జూన్ 6— శాసన సభల ఎన్నికల తదనంతర జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుల ఎన్నిక విషయంలో పార్టీ కేంద్ర నాయకత్వం ఎటువంటి ఆదేశాలు ఇవ్వదని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ విన్నయిక్కడి ప్రకటించారు.

ఢిల్లీ వెళ్ళడానికి ముందు ఆయన విలేకరులతో ప్రసంగిస్తూ శాసన సభలలోని జనతాపార్టీ సభ్యుల అభిప్రాయ సేకరణ జరుగుతుందనీ, ఈ అభిప్రాయ సేకరణ ద్వారా నాయకుని ఎన్నిక సాధ్యం కాకపోతే అప్పుడు ప్రజాస్వామ్య ఎద్దతిలో నాయకుని ఎన్నిక జరుగుతుందని శ్రీ చంద్రశేఖర్ వివరించారు. మధ్యప్రదేశ్‌లో ఒకరోజు ఎన్నికల పర్యటన జరిపిన తదుపరి శ్రీ చంద్రశేఖర్ ఢిల్లీకి తిరిగి వెళ్ళారు.

గోవాలో మిశ్రమ మంత్రివర్గంలో జనతా పార్టీ చేరదని, అయితే జనతా పార్టీ మద్దతును కోరితే అయా అంశాలను బట్టి ప్రభుత్వానికి జనతాపార్టీ మద్దతు లభిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా జనతా అధ్యక్షుడు తెలియజేశారు. అయితే 30 స్థానాలలో 15 స్థానాలను గెలుచుకున్న మహారాష్ట్ర వాది గోమంతక్‌పార్టీ జనతాపార్టీ పట్టి నూతన చేయలేదని ఆయన తెలియజేశారు

మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో ఒకరోజున ఆయన 11 పబ్లిక్ ప్రసంగించారు. ఈ రాత్రంలో జనతాపార్టికి మంచి విజయావకాశాలున్నట్టు శ్రీ చంద్రశేఖర్ తెలియజేశారు.

విలేకరులు అడిగిన మరొక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ జయప్రకాశ్, జనతాపార్టికి మధ్య సంఘర్షణవచ్చే అవకాశంలేదని పేర్కొన్నారు.

శ్రీ చంద్రశేఖర్ విన్న సమాచారం మేరకు గౌహతి నుంచి కాశులో పర్చినప్పుడు దారి మధ్యలో గ్రామాలలో అనేక మంది ప్రజలు ఆయన కోసం ఓపికతో వేచివుండి ఈ యువ నాయకుడికి హృదయపూర్వకంగా స్వాగతం చెప్పారు.

బహిరంగ సభలలో శ్రీ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ నియంతృత్వం, అణచివేత పద్ధతులను అవలంబించిన కాంగ్రెసును ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వాతావరణం మరింతగా కలుషితం కాకుండా నివారించడానికి కాయకులాలు తొలిదశలో ప్రజలకు తమిళనాడు గవర్నరు శ్రీ ప్రభుదాస్ పట్వారీ విజ్ఞప్తి చేసినట్టు మద్రాసు వార్త.

చిత్రసీమ

ఎదురులంకలో ఎన్. టి. ఆర. "ఎదురీత"

"ఈ రోజునుంచి రీకార్డింగ్ ప్రారంభం! జూన్ 29న మా చిత్రం విడుదల చేస్తున్నాం!" అన్నాడు నిర్మాత శాఖమూరి రామచంద్రరావు వారి కార్యాలయంలో కలుసుకున్నప్పుడు. ఇందిరామూవీస్ పతాకం క్రింద ప్రముఖ దర్శకుడు వి. మధుసూదనరావు దర్శకత్వంలో ఆయన నిర్మించిన 'ఎదురీత' వర్ణచిత్రంలో యన్. టి. రామారావు కథానాయకుడుగా నటించారు. కాగా, యన్. టి. ఆర్, వాణిశ్రీ, వి. మధుసూదనరావు వంటి తలనటిత్ర రంగంలోని ముగ్గురు ప్రముఖులు కలసి తొలిసారిగా పనిచేయడం ఒక విశేషం.

దాదాపు పూర్తి అవుటిడోర్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని యానాం సమీపాన గల ఎదురులంక ఈ చిత్ర నిర్మాణం ఇరవై రోజులపాటు జరిగింది. యన్. టి. రామారావు,



"ఎదురీత"లో సత్యనారాయణ, సాక్షి రంగారావు

వాణిశ్రీ, జయసుధ, సత్యనారాయణ, సత్యనారాయణ, కాంతారావు, రమణమూర్తి, పాండి, బాలకృష్ణ, ముక్కామల, అగ్గిరావు, పాకీ రంగారావు, జానకి, మనందరి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు ధరించారు. యన్. టి. ఆర్., జయసుధ మరొక యువజంట అన్నాయిలా పాల్గొన్న 'బాలరాజు కంగారు పాపు, ఎవరికి తన్నదో పిన్ను' అనే పాట చిత్రీకరణ ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించగలదని చెప్పవచ్చు.

సత్యానంద్ మాటలు, సత్యం సంగీతం, పి.యస్ ఆర్ స్వామి ఛాయాగ్రహణం, తొలకరి. కొలగిరి గోపాలరావు కూర్పు ఈ చిత్రానికి పెద్ద "ఎస్సెట్స్". వర్ణత కలిగిన ఒక అసాధారణ టూమికలో ఎన్ టి ఆర్.వి ఈ చిత్రంలో దర్శకుడు వి. మధుసూదనరావు చూపబోతున్నారు. విదేశ్ అర్వాం విడిదిన కలసి పని చేస్తున్న చిత్రం— ఎదురీత.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

చైనాలో వేతనాల తేడా తగ్గింపు కృషి

పీకింగ్ జూన్ 6—చైనాలో అతిపెద్ద, అతి చిన్న ఉద్యోగుల మధ్య వేతనాలలో గల తేడాను తగ్గించడానికై వేతనాల సవరణ జరపాలని నిర్ణయించారు. ఇప్పుడు చైనాలో అతి పెద్ద అతి చిన్న ఉద్యోగుల మధ్య వేతనాల నిష్పత్తి 1:4.5 గా వుంది.

అతి తక్కువ జీతాలు వచ్చే వారి జీతాలను పెంచాలని చైనా ప్రభుత్వం భావిస్తున్నది. దీని వలన జీతాలలో తేడా తగ్గుతుందని అనుకొంటున్నారు. పనిని బట్టి జీతాలిస్తాలన్న ఉద్యమాన్ని చైనా పత్రికలు బాగా ప్రచారం చేస్తున్నాయి.

జన వాక్యం

అధికమాసం

ప్రస్తుతం పింగళనామ సంవత్సరంలో అధికమాసం శ్రావణమా, అష్టమిమా అనే అపంధిగ్ధ స్థితి కొందరు పండితులలో కలిగినది.

దృక్సిద్ధాంత పంచాంగ కర్తలకు, పూర్వపద్ధతివారికి అసలు తేడా ఎందుకు వస్తున్నదో గమనించవలసి వున్నది.

1948 లో ప్రచురించిన శ్రీ పట్లా లక్ష్మీ నృసింహశాస్త్రి విరచిత "సిద్ధాంత గణకానందం బోధిని"లో ఇలా చెప్పారు: "రవి బుధులకు దృక్పంచాంగాన్ని సిద్ధాంత శాస్త్ర కర్తలు చెప్పలేదు. పంచాంగకర్తలు రాహువులకు సూర్యచంద్ర గ్రహణాదులలో దృక్పంచాంగం చేయవలె కాని, తిథ్యాదులను దెచ్చునపుడు ఆ చంద్రోచ్చ రాహువులకు దృక్పంచాంగం చేయరాదు"

కాని, తిథ్యాదులకు పంచాంగం చేయడం వలననే పంచాంగంలో తేడా వస్తున్నది

అర్థ శాస్త్రీ క్రీశం గద్వాల సంస్థానం వారి అధ్యక్షతన అఖిల భారత పంచాంగాలలో జరిగిన పండితుల సభలో పాల్గొన్న దైవజ్ఞులు ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించి తిథ్యాదులకు దీక్ష సంస్కారం చేయనవసరం లేదని తీర్మానించారు. అప్పటిలో గద్వాల సంస్థాన పండితులైన శ్రీ యస్వ రామకృష్ణ సిద్ధాంతిపద్ధతిలోనే పండితులిచ్చిన రికార్డు వున్నది.

మార్య సిద్ధాంతాన్ని అనుసరించి వచ్చే పంచ సంవత్సరాల పనకు చేసిన అధికమాసాల పట్టిక ప్రకారం "ప్లవ" (1901)లో శ్రావణం అధిక మాసం అనే దాని మంచి "ఆనంద"లో (1974) భాద్రపద అధికం అనే వరకు పూర్తి సిద్ధాంతి పద్ధతి పంచాంగాలను పైదుర్యం రాలేదు. ఈ "పింగళ" సంవత్సరంలో మాత్రం ఆ పట్టిక ప్రకారం ఆషాఢం అధికమాసం కాగా దృక్సిద్ధాంతం ప్రకారం శ్రావణం అయినది.

సూర్యసిద్ధాంత పట్టిక ప్రకారం "రౌద్రి" (1980)లో జ్యేష్ఠమాసం అధికం, దుందుభి (1982)లో ఆశ్వయుజ పాల్గుణాలు అధికం కాగా, నవ్య, మా ఘాలు ఉన్నాయి. "క్రోధన" (1985)లో శ్రావణం అధిక మాసం.

పంచాంగాలను చేయడంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించవలెనని, అధ్యాయులకు దీక్షసంస్కారం చేయరాదని పంచాంగకర్తలను కోరుతున్నాను.

ప్రస్తుత పింగళ సంవత్సరంలో ఆషాఢమే అధికమాసం.

మార్తి లక్ష్మీనారాయణ శాస్త్రి
జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా

నిజమైన నిరుద్యోగులు

రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలోను అనేకవేలమంది నిరుద్యోగులుగా నమోదయివున్నారు. కాని వారంతా నిరుద్యోగులుగా నిజంగా లేరు. ప్రతివారు ఏదో ఒక పని చేసుకొని జీవిస్తూనేవున్నారు. అవకాశాలు ప్రభుత్వోద్యోగంకంటె ఎక్కువగానే సంపాదిస్తున్నారు. నిజంగా ఉద్యోగంకోసమె ఎదురుచూస్తూ బాధలుపడే వ్యక్తులు నమోదయినవారిలో 25 శాతం మాత్రమె వుంటారు. కనుక అసలైన నిరుద్యోగుల పేర్లను వెలికితీస్తే అప్పుడు ప్రభుత్వం ఏమి తేలికవుతుంది. ఇందుకోసం ప్రభుత్వం ప్రయత్నించడం అవసరం.

వి. బి. వసంత రావు,
మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

ప్రజలలో మూఢ విశ్వాసాలను తొలగించడానికి తీవ్రకృషి

జంటనగరాల హేతువాదుల సదస్సు తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6—స్థానికసమితి, ఎం. ఐ.ఎమ్. హాలులో నిన్నటదియంజరిగిన జంటనగరాల హేతువాద సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రాంతీయ పరిశోధనాలయం డిప్యూటీడైరెక్టరు డాక్టర్ కె.ఎమ్. భార్గవమాట్లాడుతూ, ఏ విషయాన్ని పూర్తిగా తిరస్కరించడంకాని, అంగీకరించడం కాని, హేతువాదం కాదని, విజ్ఞానాన్ని సంపాదించాలన్న దృక్పథమే హేతువాదమని అభిప్రాయపడ్డారు.

ప్రొఫెసర్ సి.అమ్మన్న, డాక్టర్ మిశ్రా శ్రీ ఎమ్. వి. రామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

తదనంతరం సదస్సు కొన్ని తీర్మానాలను చేసింది.

సమాజంలోని పురాతన ఆచారాలను తిరిగి తలెత్తింప చేస్తున్న శక్తులు ఏటికేటం కావడంవల్ల హేతువాద సదస్సు తమ ఆందోళనను వ్యక్తం చేసింది. ప్రజలలో వున్న మూఢ నమ్మకాలను తొలగించి, స్వేచ్ఛగా ఆలోచించే పరిజ్ఞానాన్ని ధైర్యంగా వాటిని ఎదుర్కొనడం మొదలైన ప్రోత్సహించాలని సదస్సు తీర్మానించింది

సమాజంలోని కొంతమంది స్వార్థపరులు తమ స్వప్రయోజనాలకోసం మతాన్ని ఉపయోగించుకుంటున్నారని, ప్రజలు కష్టపడి సంపాదించిన పలితాలను అనుభవించకుండా వారి మనస్సులను మరొకవైపు మళ్ళిస్తున్న మతశక్తులను నిరసించాలని ఈ సదస్సు తీర్మానించింది.

హేతువాదులు ఎదుర్కొంటున్న సమస్యలకు నాలుగు రకాల పరిష్కారం మార్గాలను ఈ సదస్సు సూచించింది. అవి హేతువాదుల స్వయంజీవనం. కుటుంబం, సాంఘిక సరిది. ప్రభుత్వాలతో సంబంధాలు అన్న నాలుగు అంశాలతో సంబంధం వున్నట్టివి.

జీవితంపట్ల, దాని సమస్యల పట్ల విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోవడం. సమైక్యతను విశాయకీని అలవర్చుకోవడం ఇతరవ్యక్తులను తనతో సమానంగా చూడడం, ఎక్కడైన, ఎప్పుడైన అన్యాయాలను కనుగొన్నప్పుడు, ధైర్యంగా వాటిని ఎదుర్కొనడం మొదలైన నవి మొదటి అంశంతో సంబంధం వున్నట్టివి

పురుషులతోపాటు సమానంగా మహిళలకు ప్రాతిపద్యం ఇవ్వడం. పిల్లలను అవగాహన చేసుకొని, వారు మేధాశక్తిని పెంపొందించుకోవడానికి తోడ్పడడం, సమాజంలో స్థిరపడిపోయిన అస్థిరహితమైన ఆదాయాలను తొలగించడం వంటివి రెండుంటి జీవనానికి సంబంధించినట్టివి.

కుల, మతరహిత్యాలకు వ్యతిరేకంగా పోరాడడం, వర్ధాపద్ధతిని తొలగించడానికి కృషిచేయడం వంటివి సాంఘిక జీవనానికి సంబంధించినట్టివి.

ఏ మతాన్ని ప్రోత్సహించకూడదని మతపరమైన ప్రదేశాలకు ప్రార్థనలకు ప్రభుత్వ సంస్థలను వినియోగించడానికి అనుమతించడం వద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం వంటివి ప్రభుత్వాలతో సంబంధాలు అన్న అంశానికి చెందినట్టివి.

సమావేశానికి శ్రీ వి. ఆర్. వార్ని ప్రారంభోత్సవం చేశారు.

కొత్తఇంగ్లీషు పుస్తకం

భారతదేశంలో ప్రాంతీయ తత్వం

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను దృష్టిలో పెట్టుకొని అదు మూత్రాల పథకాన్ని కేంద్రం రూపొందించి అమలు జరుపుతున్నది. ప్రత్యేకరాష్ట్రానికై అటు తెలంగాణా ప్రాంతంలో ను, ఇటు ఆంధ్రలోను జరిగిన ఉద్యమాల నేపథ్య పరిశీలనగా ఈ సూత్ర పథకం ఆవిర్భవించింది. అయితే ఆ అదు సూత్రాలు ఎమిటి? అవి ఎలా అమలు జరుగుతున్నాయి? తెలంగాణా ఆందోళనకు నడిపొడ్డు అవిసించుకున్న వరంగల్లులో వేల మందితో చర్చించి వెలువరించిన ఆంగ్ల గ్రంథమిది.

కాకతీయ విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రిటైరయివున్న శ్రీ ఎం. కృష్ణయ్య తన పరిశోధనను "సబ్ రీజియనలిజం ఇన్ ఇండియా" పేరిట వెలువరించారు. (15 రూపాయలు బుక్ లింక్స్ హైదరాబాద్—20)

డాక్టరు, లాయరు, కళాశాల లెక్చరర్లు, ప్రజా సంస

'బన్సీలాల్ కుకాంగ్రెసులో తిరిగి ప్రవేశం వుండబోదు'

—శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

భోపాల్, జూన్ 6— శ్రీ బన్సీలాల్‌ను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోవడం జరగదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

పార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇక్కడికి వచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని కాఠిన్యంతో అమలుజరపడం, ఆత్యయిక పరిస్థితికాలంలో వివిధ స్థాయిలలోని అధికారులు అధికారాన్ని దుర్వినియోగం చేయడం గురించి ఆక్కడి ప్రజలకు కాంగ్రెస్ తరపున శ్రీ బ్రహ్మానందరెడ్డి క్షమాపణ చెప్పుతున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఇప్పటికీ కాంగ్రెస్‌కువాయకుండాలేనని, అత్యాచారాలకు ఆమె తమ బాధ్యతను అంగీకరించారని, అంటే క్షమాపణ చెప్పుకోవడమేనని ఆయన అన్నారు. ఆ తరువాత ఆమె ప్రజలకు వివరం చేసే అవకాశం లేకపోయిందని ఆయన అన్నారు.

"కాంగ్రెసు సంస్థ అధ్యక్షుడుగా, సంస్థ తరపున నేను ప్రజలకు క్షమాపణ చెప్పుకొంటున్నాను. నేను ఇదివరకే అలా క్షమాపణ చెప్పుకొన్నాను" అని ఆయన అన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెస్ తీవ్ర పరాజయానికి గురికావడం దురదృష్టకరమని, కుటుంబ నియంత్రణ అమలులో కాఠిన్యం, అధికారంలో వివిధ స్థాయిలలోని వారు డిటెన్షన్ అధికారాన్ని దుర్వినియోగం చేయడం ప్రజలలో తీవ్ర విరసత చెలరేగినదని, ప్రజల అగ్రహావళికే ఎన్నికలలో ఓటమికి దారితీసినదని కాంగ్రెస్ గ్రహించినదని ఆయన అన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో పరాజయానికి ఎవరు బాధ్యులనే విషయం నిర్ధారణ చేయడానికి కాంగ్రెస్‌లో సంస్థాపరంగా దర్యాప్తు జరిపే అవకాశం లేకపోలేదని విలేకరులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన సమాధానంలో వ్యక్తమైనది.

యూరప్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన విదేశాంగ మంత్రి శ్రీ ఏ. బి. వాజ్‌పాయి న్యూఢిల్లీ విమానాశ్రయంలో విలేకరులతో ప్రసంగిస్తున్న దృశ్యం

గోవాలో కాంగ్రెసు శాసనసభ్యుని అపహరణ

పనాజీ, జూన్ 6— గోవాలో ఎన్నికల వరిణామాల ప్రకటన అనంతరం వివిధ రాజకీయ శిబిరాలలో జరుగుతోన్న సంరంభం పెటారాత్రి నాటకీయంగా పరిణమించింది.

నవేలిం నియోజకవర్గం నుంచి తిరిగి ఎన్నికైన కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ లియాండెలును, ఎనిమిదేళ్ళ వయస్సుగల ఆయన కుమారుని మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కార్యకర్తలు అపహరించుకుపోయినట్టు ఆయన భార్య శ్రీమతి రికాపెలో లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. కె. పెర్జికి నేటి రాత్రి ఫిర్యాదుచేసింది. తమపార్టీ బలాన్ని పెంచుకోవడానికై పార్టి ఫిరాయించవలసిందిగా ఒత్తిడి చేయడానికి తన భర్తను ఎత్తుకుపోయినట్టు ఆమె ఆరోపించింది.

శ్రీమతి పెలో ఈ విషయమై ప్రధానికి, కేంద్ర హోం మంత్రికి కూడా టెలిగ్రాములు పంపినట్టు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ విల్ ఫ్రెడ్ డిసౌజా తెలియ జేశారు.

మహారాష్ట్రవాది గోమంతక్ పార్టికి, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బాటిలా మద్దతు ఉపసంహరించుకున్నట్టు తెలిసిన మీదట, గోమంతక్ పార్టీ ఏజెంట్లు తన పార్టీ శాసన సభ్యుల చేతుకు నిన్నటి నుంచి పన్నుపన్నట్టు శ్రీ డిసౌజా తెలియజేశారు.

పత్రికలుచదివేస్తున్న 14 వెలల బాలుడు

మాస్కో, జూన్ 6— సోవియెట్ యూనియన్‌లో వివిధ్ర బాలుడు ఖాన్ చెర్నియెంకో. ఇప్పుడా పసిబాలి వయస్సు 14 నెలలు. అన్నదే రికార్డుగా పత్రికలు అభివర్ణిస్తున్నాయి.

చెర్నియెంకో మొదటి జన్మదినోత్సవంనాడు ఆ పిల్లవాడి తల్లి దండ్రులు అతడికి పిల్లల వార్తలు కొన్నిచ్చారు. ఈ విశేషాలను "పియోనీర్ పత్రికలో ప్రచురించారు. ఆరుగు నెలల వయస్సులోనే కొన్నిటిలో "అమ్మా" "అన్నం పెడు" అంటూ మాటలు మాట్లాడడం మొదలెట్టాడు. అప్పటినుంచే ఆ విధ్రత్ర బాలుడు అక్షరాలు నేర్చుకోవడం మొదలుపెట్టినట్టు హెల్త్ పత్రిక వ్రాసింది.

కేంద్ర పోలీసు అధికారులకు హోం శాఖ తాకీదు

న్యూఢిల్లీ, జూన్ 6— కేంద్ర పోలీసు అధికారులు తమ "అర్హతల" (యూత్ పవుడు నిర్వర్తించడం కోసం కేటాయించిన పోలీసు)లను తమ ఇంటి పనులకు ఉపయోగించుకోరాదని, ప్రభుత్వ వాహనాలను దుర్వినియోగం చేయరాదని హెచ్చరిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది.

ఈ విషయమై నిబంధనలను ఎంతమాత్రం ఉల్లంఘించకుండా పాటించవలసిందిగా పోలీసు అధికారులను కోరడం జరిగింది.

ప్రభుత్వం పై దుర్వినియోగాలను నాలా తీవ్రంగా భావిస్తున్నదని, ఈ విషయమై జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించవలసిందిగా పోలీసు అధికారులను ఆదేశించడం జరిగింది.

ఉద్యోగాలకు షెడ్యూల్ కులాల అభ్యర్థుల కొరత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 6—షెడ్యూల్డ్ కులాల, తెగలలో కొన్ని ఉద్యోగాలకు అభ్యర్థులే దొరకడం లేదు.

వ్యవసాయ పట్టభద్రులు, సివిల్, మెకానికల్ ఇంజనీర్లు, పట్టభద్రులైన లైబ్రేరియన్లు, వెటర్నరీ సైన్సులో పట్టభద్రులైన షెడ్యూల్డ్ కులాల, తెగల అభ్యర్థులు ఇక్కడి ఎగ్జిక్యూటివ్ ప్రొఫెషనల్ ప్రాంతీయ ఉపాధి కల్పనా కేంద్రంలో లభించడంలేదు. ఈ కేంద్రం అధికారి శ్రీ కె. జి. విష్ణుమూర్తి "ఆంధ్రజ్యోతి"కి ఈ విషయం తెలిపారు.

ఉద్యోగాల నిమిత్తం పైకోర్సులకు సంబంధించిన అభ్యర్థులను సంప్రదించవలసిందిగా ఉపాధి కల్పనా కేంద్రానికి సమాచారం వస్తున్నప్పటికి షెడ్యూల్డ్ కులాల, తెగల అభ్యర్థులు లేనందున పంపడం లేదని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి పదవికి ఎన్నిక

"జనతాపార్టీ అభ్యర్థి విజయం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి వుంది"

న్యూఢిల్లీ, జూన్ 6.రాష్ట్రపతి ఎన్నికలో జనతా పార్టీ అభ్యర్థి విజయం సాధించాలంటే ఇప్పుడు పదకొండు రాష్ట్రాలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో జనతా పార్టీ ఎక్కువ స్థానాలు సంపాదించుకోవలసి వుంటుంది.

వచ్చే ఆగస్టు 11 లేదీలోపల రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది.

ప్రస్తుత పార్లమెంటులోను, అసెంబ్లీ ఎన్నికలు జరగని పది రాష్ట్రాలలోను కాంగ్రెసు, భారత కమ్యూనిస్టు పార్టి కూటమికి 3,69,661 విలువగల ఓట్లున్నాయి. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టికి, అకాలీదళ్‌కు 3,70,969 విలువగల ఓట్లున్నాయి.

ఇతరపార్టీలకు 97 విలువగల ఓట్లుంటే, ఇండిపెండెంట్లకు 57 విలువగల ఓట్లున్నాయి.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, సిక్కిం, త్రిపురలో ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరగడంలేదు.

ఈ మధ్యలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో 3,52 841 విలువగల ఓట్లున్నాయి. కాంగ్రెసుతో సమానంగా వుండాలంటే జనతాపార్టి కనీసం 2 23,766 విలువగల ఓట్లు సంపాదించుకోవలసి వుంటుంది. మరో మాటలో చెప్పాలంటే ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో జనతాపార్టీ అత్యధిక సీట్లు సంపాదించుకోవలసి వుంటుంది. లేకపోతే రాష్ట్రపతి ఎన్నికలో జనతా అభ్యర్థి ఘోర పరాజయాన్ని ఎదుర్కొవలసి వుంటుంది. జనతాపార్టికి మెజారిటీ రాకపోతే ఇండిపెండెంట్లు, ఇతర అన్ని పార్టీల మద్దతును అది కోరవలసివుంటుంది.

పార్లమెంట్ ఉభయ సభలకు, రాష్ట్రాల ఉభయ శాసనసభలకు ఎన్నికైన అభ్యర్థులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. అయితే పార్లమెంటుకు గాని, రాష్ట్రాల ఉభయ శాసన సభలకు గాని నామినేట్ చేయబడిన అభ్యర్థులు ఇందుకు అనర్హులు.

అదే విధంగా కేంద్రపాలిత ప్రాంతాలకులెజిస్లేటివ్, అసెంబ్లీలకుఎన్నికైన లేదా నామినేట్ కాబడిన ఆ అభ్యర్థులు రాష్ట్రపతి ఎన్నికలలో ఓటుచేసే హక్కులేదు.

కర్నూలు సమీపంలో గూడ్స్ వాగన్ పట్టాలు తప్పిన సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జూన్ 6— ఇక్కడికి 18 మైళ్ళదూరంలో ఆలంపూర్, మూనంపాడు స్టేషన్లమధ్య నేడు ఒక గూడ్సుబండిలోని చివరి వాగన్ పట్టాలు తప్పిన కారణంగా దక్షిణ మధ్య రైల్వేలో బెంగుళూరు, సికింద్రాబాదు సెక్షన్లలో రైలు సర్వీసులకు అంతరాయం కలిగినట్టు ఇక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

సమాచారం అందిన వెంటనే గుంతకల్ నుంచి ఒక బ్రేక్‌డౌన్ వానను ప్రమాద స్థలికి పంపాడు. పదిగంటల తర్వాత రైళ్ళ రాకపోకలకు తిరిగి తగు పరుపాయాన్ని కల్పించారు.

ఈ ప్రమాదం కారణంగా బెంగుళూరు, సికింద్రాబాదు నైట్ ఎక్స్‌ప్రెస్‌పదిగంటలు ఆలస్యంగా నడిచింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌ను టోన్ స్టేషన్‌లో అపివేయగా అది కర్నూలుకు మూడు గంటల ఆలస్యంతో వచ్చింది.

విజయవాడలోని సెరాయి మసీదుకు 4 లక్షల ఋణం

రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— విజయవాడలోని సెరాయి మసీదు అభివృద్ధికి న్యూఢిల్లీలోని కేంద్ర వక్ఫ్ బోర్డు వారుగు లక్షల రూపాయల ఋణాన్ని గైకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ఇదివరలో కేంద్ర వక్ఫ్ మండలి ఈ మసీదు అభివృద్ధికి నాలుగు లక్షల రూపాయల ఋణాన్ని ఇచ్చింది.

శ్రీ వెంగళరావుతో శ్రీనారపరెడ్డిచర్చలు

హైదరాబాద్, జూన్ 6—మాజీ మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డికి సన్నిహితుడు అయిన శ్రీ అర్. నారపరెడ్డి నిన్న రాత్రి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకుని చర్చలు జరిపారు.

పార్టీలో వైమైక్యతను పెంపొందించే విషయం వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రి అయిన తర్వాత శ్రీ నారపరెడ్డి కలుసుకోవడానికిదే ప్రథమం.

ధరలు పెంచే వ్యాపారులకు హెచ్చరిక

తాము స్వేచ్ఛగా అంగీకరించిన, లేదా ప్రభుత్వం నిర్ణయించిన పరిమితులను మించి నిత్యావసర వస్తువుల ధరలను పెంచే వ్యాపారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీ ధారియా హెచ్చరించారు.

"అలాంటి వర్తకులపై బట్టబయలుగా కఠినచర్యలుగైకొనవలసిందిగా నా మంత్రి వర్గశాఖ అధికారులను ఆదేశించాను" అని ఆయన అన్నారు.

సంఘ సేవకులు, స్థానిక బాధితులు విడా సంఘాలుగా ఏర్పడి వ్యాపారుల అక్రమ ప్రవర్తన సాగకుండా చేయాలని ఆయన సూచించారు.

వినియోగదారుల జాతీయమండలి పునరుద్ధరణకు తాను కృషిచేయగలనని శ్రీ ధారియా వెల్లడించి, రాష్ట్రాలలో కూడా ఇలాంటివి ఏర్పాటుచేయాలని సూచించారు.

నిత్యావసర వస్తువుల పంపిణీకి జాతీయ విధానం రూపకల్పన

—కేంద్ర మంత్రి వివరణ

మద్రాసు, జూన్ 6—నిత్యావసర వస్తువుల ధరల హెచ్చు తగ్గుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికై రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాస్వామ్య సంఘం నిపుణులతో సంప్రతింపులు జరిపి ప్రభుత్వపరంగా నిత్యావసర వస్తువుల పంపిణీకి సంబంధించిన జాతీయ విధానాన్ని రూపకల్పన చేయడం జరుగుతుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీమోహన్‌ధారియా నేడిక్కడ వెల్లడించారు.

ఉత్పత్తి విధానం, నిత్యావసర వస్తువుల సేకరణ, రవాణా, సరసమైన ధరలకు వస్తువుల పంపిణీ విషయంలో ఈ జాతీయ విధానం క్రింద తగిన శ్రద్ధ వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలకు ఆర్థికపరిస్థితి, కాంగ్రెసు ప్రభుత్వం అమలుపరించిన క్రమశిక్షణా రహిత విధానాలే, అసలైన కారణమని ఆయన ఆరోపించారు.

ఉద్యోగులలో అవినీతిని గురించి ప్రస్తావించి, అవినీతి పర్యవసాలు పాల్పడుతున్నారన్న ఆరోపణలకు గురియైన తన మంత్రి వర్గంలోని కొందరు అధికారులను శలవుపై పంపివేయడం జరిగిందని, మరి కొంత మంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారని శ్రీ ధారియా తెలియజేశారు. వారిపై వచ్చిన ఆరోపణల విషయమై కేంద్ర సెంట్రలిజేషన్ విభాగం విచారణ జరుపుతున్నదని ఆయన అన్నారు.

పర్యవేక్షణ డిపాజిట్ల చెల్లింపు విషయమై ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ధరల స్థిరీకరణ పాలించిన వెంటనే ఆ మొత్తాలను తిరిగి చెల్లించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

కల్నల్ ఆనంద్ మృతదేహానికి అంత్యక్రియలు

న్యూఢిల్లీ, జూన్ 6— శ్రీ సంజయ్ గాంధి మామ లెఫ్టినెంట్ కల్నల్ టి. ఎస్. ఆనంద్ మృతదేహానికి నేడిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

శ్రీ ఆనంద్ అంత్యక్రియలకు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె ఇద్దరు కుమారులు, కోడండ్లు, శ్రీ మహమ్మద్ యూనస్, ఇంకా అనేక మంది ఆమె బంధువులు, స్నేహితులు హాజరయ్యారు.

శ్రీ ఆనంద్ మృతదేహంపై జరిపిన శవ పరీక్షలో, తుపాకి కాల్పులవల్ల మరణం సంభవించినట్టు పేర్కొన్నారు. బుల్లెట్ ఆయన తుడి కణతగుండా ప్రవేశించి, ఎడమ కణతగుండా దూసుకుపోయినట్టు పరీక్షలో వెల్లడైంది.

కల్నల్ ఆనంద్‌ను ఆయన సేవకుడు అతిదగ్గరగా ఈనెల రెండవ తేదీరాత్రి ఎడు గంటలకు పొలంవద్ద చూశాడు.

ఉస్మానియా డిగ్రీ పరీక్షల ఫలితాల ప్రకటన ఆలస్యమయ్యే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— ఈ ఏడాది ఉస్మానియా విశ్వవిద్యాలయం బి.ఎ, బి.ఎస్.సి, బి.కాం. పరీక్ష ఫలితాలు కనీసం జులై మాసాంతానికైనా వెలువడతాయో, లేదో చెప్పలేని స్థితి ఏర్పడింది.

దీనివల్ల ఎం.ఎ, ఎం.ఎస్.సి, ఎం.కాం. తదితర కోర్సులు ఆగస్టు నెలలో ఆరంభించవలసి వస్తుంది.

యు. జి. సి. వేతనాలు పొందే లెక్చరర్లకు పరీక్ష పేపర్లు దిద్దినందుకు అదనంగా డబ్బు చెల్లించరాదని నిర్ణయించడం జరిగింది. ఇది యు.జి.సి విధించిన షరతు. ఈ కారణంగా పరీక్ష పేపర్లను దిద్దడంలో చాలా మంది శ్రద్ధ చూపడంలేదు. కొందరు లెక్చరర్లకు పేపర్ల కట్టలు ఇంకా అందుతూనే వున్నాయి.

ప్రస్తుతం "స్పాట్ వాల్యుయేషన్" అమలులో లేకపోవడంవల్ల లెక్చరర్లు పేపర్లు తమ ఇళ్ళకు తీసుకువెళ్ళి దిద్దిఇవ్వాలి. దీనివల్ల మరికొన్ని విక్షేపాలు ఎదురయ్యాయి. కొందరు ఇంటివద్ద ఉండి కూడా లేనట్టు చెప్పిస్తున్నారట. కొందరు వ్యయంగా తాము ఇంటివద్ద లేనట్టు పరీక్ష పత్రాల కట్టలపై వ్రాశారట. పరీక్ష పేపర్లు కట్టలు అధ్యాపకుల ఇళ్ళకు తీసుకువెళ్ళి ఇచ్చే పత్రాలకు కూడా అదనంగా లంచాలు చేయనిలేకపోవడంతో వారి పనిలో కూడా ఆలస్యం ఏర్పడిందట.

ఈ విధంగా పరీక్షాపాలన విభాగం తిరిగి యథాస్థితికి వచ్చిందని విశ్వవిద్యాలయాధికారులే అంటున్నారు.

అధ్యాపకుల వైఖరికి వైస్ ఛాన్సలర్ విచారం వ్యక్తం చేశారు.

ధరల అదుపుకు శ్రీ చవాన్ సూచన

కటక్, జూన్ 6 — ధరల పెరుగుదలను అరికట్టేందుకు దృఢమైన ప్రభుత్వ విధానం, సమర్థమైన సంపత్తి వ్యవస్థ అవసరమని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆయన ఇక్కడ ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ, ధరలు తగ్గించమని వ్యాపారులు, గుత్తాధిపతులకు కేవలం విజ్ఞప్తిచేస్తే ధరలు తగ్గవని అన్నారు కాంగ్రెసు అధికారంలో వున్నా, లేకపోయినా ప్రజల పార్టీ అని శ్రీ చవాన్ అన్నారు.

గత 30 సంవత్సరాలలో దేశ సత్వరాభివృద్ధికి కాంగ్రెసు ఎన్నో త్యాగాలు గైకొన్నదని ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల నిర్ణయం సంప్రదాయాలు, విధానాలు గల కాంగ్రెస్ పార్టీని చలింపజేయలేదని, అయితే ఈ నిర్ణయం ప్రజాస్వామ్య పద్ధతులలో జరిగింది. లేదా అనే విషయం ప్రజలు నిర్ణయించాలని ఆయన అన్నారు

శ్రీ చవాన్ బుద్ధా, బోలంగిర్, రాష్ట్రపతిభవన్‌లో బహిరంగ సభలలో ప్రసంగించారు. గతంలో జరిగినదానిని విస్మరించి, కొనాన్ని పదుకోవలసిందిగా ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు.

శ్రీ వినాయక్ అవార్డు ఆశాభావం

బెరహంపూర్, జూన్ 6— రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారానికి అయ్యే ఖర్చును తగ్గించుకోవడానికి పనులను ఏర్పాటు చేసుకొనగల్గితే కాంగ్రెసుపార్టికి వ్యూహ మెజారిటి రాగలదన్న ఆశాభావాన్ని మాజీ ముఖ్యమంత్రి శ్రీ వినాయక్ అవార్డు వ్యక్తం చేశారు. పార్టి అర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని ఆయన పత్రికలవారికి చెప్పారు.

రాష్ట్రంలో జనతా ప్రభంజనం లేదని, అలాగే కాంగ్రెస్ పట్ల ప్రజలలో వ్యతిరేకత ఏ విధంగా లేదని శ్రీ అవార్డు తెలిపారు.

శ్రీ మొరార్జీ ఢిల్లీ తిరిగి రాక

న్యూఢిల్లీ, జూన్ 6—తమిళనాడులో రెండు రోజుల ఎన్నికల పర్యటన అనంతరం ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఢిల్లీ తిరిగి చేరుకున్నారు.

శ్రీ దేశాయ్ కామన్వెల్త్ దేశాల ప్రధాన మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు మిత్రుడు ఎడ్వేమంగళవారంలండన్ వెళ్ళవలసివుంది

లకు ఇస్తున్న గ్రాంటును అయిదు వేల రూపాయల నుంచి 25 వేల రూపాయలకు పెంచమన్నట్లు తెలియజేశారు.

శ్రీ గౌతమ్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కమ్మల సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

చండీఘర్ సమీప గ్రామంలో కాల్పులు: ఇద్దరి మృతి

చండీఘర్, జూన్ 6— చండీఘర్‌కు సమీపంలో వున్న దేరాబస్సి గ్రామంలోని కాంగ్రెసు ఎన్నికల కార్యాలయంవద్ద నిన్న రాత్రి ఒక పోలీసుతోసహా ఇద్దరు వ్యక్తులు కాల్పులకు గురై మరణించారు.

తాము కాంగ్రెసు కార్యకర్తలమని చెప్పి ముగ్గురు వ్యక్తులు, దేరాబస్సి కాంగ్రెసు ఎన్నికల కార్యాలయంలోకి ప్రవేశించి, తమకుకొన్ని పార్టీ పత్రికలు ఇవ్వవలసిందిగా ఒత్తిడి చేశారని, అప్పుడు ఆ కార్యాలయంలో వున్న వ్యక్తి వాటిని ఇవ్వడానికి నిరాకరించడంతో వారి మధ్య వాగ్వివాదం చెలరేగిందని, అనంతరం కార్యాలయంలోని వ్యక్తి వారిపై కాల్పులకు జరపగా ఆ ముగ్గురిలో రవీందర్‌సింగ్ అనే వ్యక్తి మరణించినట్టు దేరాబస్సి పోలీసులు తెలియజేశారు.

కాంగ్రెసు కార్యాలయం ప్రక్కనే నివసిస్తున్న శ్రీ అమర్‌నాథ్ అనే విహార విభాగానికి చెందిన పోలీసు, కాల్పులు విని కాంగ్రెసు కార్యాలయంలోకివచ్చి తుపాకితో అయన కూడా కాల్పులకు గురియై వెంటనే మరణించాడు.

కాల్పులు జరిపిన వ్యక్తి పరారీలో వున్నాడు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొమొరో దీవులలో తిరుగుబాటు యత్నం

అంటానానారివో, (మడగాస్కర్), జూన్ 6— కొమొరో దీవులలో ప్రెసిడెంట్ సోయిలి ప్రభుత్వాన్ని కూలద్రోయ కొనసాగుతూనే వున్నాయి.

"పోలీసు దళాల సంపూర్ణ సహకారంతో సెపెల్స్ ప్రజలు ప్రెసిడెంట్ జేమ్స్‌మన్‌చామ్ ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపినట్టు" అధికార ప్రకటన వెలువడింది.

బ్రిటిష్ పాలన నుంచి గత సంవత్సరం జూన్ 29 న సెపెల్స్ స్వాతంత్ర్యం పొందినది.

వచ్చేవారం జరిగే కామన్వెల్త్ సదస్సుల సమావేశంలో పాల్గొనడానికై ప్రెసిడెంట్ మన్‌చామ్ ప్రస్తుతం లండన్‌లో వున్నారు.

"పోలియెట్ కుట్ర ఫలితంగా" ఈ తిరుగుబాటు జరిగినట్టు ప్రెసిడెంట్ మన్‌చామ్ లండన్‌లో రేడియో ఇంటర్వ్యూలో ఆరోపించారు.

తిరుగుబాటుద్వారా వామపక్ష రాజకీయ వాది అబ్దుల్ రేని అధ్యక్షుడుగా అధికారం స్వీకరించాడు.

తిరుగుబాటువల్ల సెపెల్స్ ప్రభుత్వం పతనం

విక్టోరియా, జూన్ 6 — సెపెల్స్‌లో జేమ్స్‌మన్‌చామ్ ప్రభుత్వం తిరుగుబాటువల్ల పతనమైనట్టు వార్తలు కేంద్ర కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

రాజ్యాంగాన్ని మార్చుచేసి 1977లో జరగవలసిన ఎన్నికలను 1984కు వాయిదా వేయాలని ప్రెసిడెంట్ జేమ్స్ వుద్దేశించినందున ఆయన ప్రభుత్వాన్ని కూలద్రోయడం జరిగిందని ప్రకటన పేర్కొంటున్నది.

ప్రజలకు నియంత్ర అవసరం లేదని ఆ ప్రకటన పేర్కొన్నది.

నేడు నిల్లివారెబరికే ఈ ద్వీపంలోని అన్ని ప్రభుత్వ భవనాలు, కీలకస్థానాలను తిరుగుబాటుదారులు ఆక్రమించారు.

అధికార ప్రకటన జారీ చేసిన పోలీసు ప్రధాన కార్యాలయం కూడా తిరుగుబాటు దారుల స్వాధీనంలో వున్నట్టు సెపెల్స్‌లో పోలీసులు మంచి సైన్యం లేదు.

ఆరవ అఖిల భారత కోకో పోటీలు

ఫైనల్స్‌లో మహారాష్ట్ర బాల, బాలికలజట్లు విజయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జూన్ 6—ఈ నెల ఒకటవ తేదినుంచి ఇక్కడ కోకోనగర్‌లో జరుగుతున్న ఆరవ అఖిలభారత జూనియర్ కోకో పోటీలలో నేటి సాయంత్రం జరిగిన ఫైనల్స్‌లో బాలురు, బాలికల విభాగాలు రెండింటిలోను మహారాష్ట్ర జట్లు గెలుపొంది, ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నాయి.

బాలురు, బాలికల విభాగాలు రెండింటిలోను తృతీయ స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ దక్కించుకున్నది.

